# భారతీయ నివేదిత



# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సంక్షిప్త జీవిత చరిత్ర | ..... | 1 |
| 2. | సోదరి నివేదిత జీవితంలోని కొన్ని ముఖ్య సంఘటనలు | ..... | 16 |
| 3. | నివేదిత సాభిప్రాయాలు | ..... | 86 |
| 4. | సోదరి నివేదితకు నివాళులు | ..... | 92 |
| 5. | నివేదిత జీవితంలో తేదీలవారీగా ముఖ్య సంఘటనలు | ..... | 96 |
| 6. | అనుబంధం | ..... | 99 |
| 7. | రెండు ఉత్తరాలు | ..... | 103 |

# భారతీయ నివేదిత

## సంక్షిప్త జీవిత చరిత్ర

ఉత్తర ఐర్లాండుకు చెందిన దుంగన్నాన్ అనే ఒక చిన్న పట్టణంలో అక్టోబరు 28న, 1867వ సంవత్సరంలో (కాలాంతరంలో నివేదితగా పిలువబడిన) మార్గరేట్ ఎలిజబెత్ నోబుల్ జన్మించింది. ఆమె తండ్రి అయిన శామ్యూల్ రిచ్‌మండ్ నోబుల్ మత ప్రచారకుడు కాగా, తల్లి మేరీ ఇసాబుల్ నోబుల్ గృహిణి. తన చిన్నతనమందే, పదవ ఏటనే, తండ్రిని కోల్పోయినందున మార్గరేట్, హేమిల్టన్‌లో నివసిస్తున్న మాతామహుని ఇంటికి చేరవలసి వచ్చింది. అప్పట్లో ఎందరో ప్రఖ్యాతి గాంచిన స్వాతంత్ర్యోద్యమ నాయకులకు నెలవుగా, ఐర్లాండ్ దేశంలో ఈ హేమిల్టన్ పట్టణం ప్రాచుర్యాన్ని కలిగి ఉన్నది.

తన పూర్వీకులు, తండ్రి యొక్క ప్రభావం ఒకవైపు, మాతామహుని ఆదర్శాలు మరొకవైపు మార్గరేట్‌లో కలగలిసి ఉండటంతో ఉన్నత వ్యక్తిత్వంతో పాటుగా నిజాయతీ, దేశభక్తి, రాజకీయాలయందు ఆకర్షణ, ఆధ్యాత్మికతపట్ల ఆసక్తి నెలకొని ఉండేవి.

కఠినమైన శిక్షణాలయంగా పేరు పొందిన ఒకానొక చర్చి పాఠశాలలో మార్గరేట్ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుంది. స్వతహాగా తెలివైన మార్గరేట్, తన పాఠ్య పుస్తకాల పరిమితిని మించి, ఎన్నో విషయాలను అభ్యసించేది. ఎంతో ఉత్సుకతతో కళలు, సాహిత్యం,

సంగీతం పట్ల మక్కువ చూపేది. ఇవే కాక భౌతికశాస్త్రం, వృక్షశాస్త్రం పట్ల ఆసక్తిని కనబరచేది.

తన విద్యాభ్యాసాన్ని ముగించుకున్న మార్గరేట్, పదిహేడవ ఏటనే పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టింది. కొద్దికాలంలోనే వింబుల్డన్‌లో ఒక పాఠశాలను ఆరంభించి, తనదైన పద్ధతులతో దానిని నడిపించసాగింది. ఆమె నైపుణ్యతను గురించిన విశేషాలు అచిరకాలంలోనే నలుదిశలా వ్యాపించసాగాయి. ఈ వృత్తితో పాటుగా, ఆమె వివిధ పత్రికలకు వ్యాసాలు, శీర్షికలు వ్రాసి పంపించేది. చాలా కొద్ది సమయంలోనే ప్రఖ్యాత రచయిత్రిగా ఆమె పేరు లండన్‌లో గల మేధావి వర్గమందు ప్రతిధ్వనించసాగింది. ఇంతేకాక తరచూ ఆమె, చర్చికి సంబంధించిన పలు సేవా కార్యక్రమాలయందు పాల్గొంటూ ఉండేది. తన చిన్ననాటి నుండే మతంపట్ల, ధార్మికత పట్ల మక్కువను కనబరిచేది.

బాహ్య ప్రపంచంలో, తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకుని విజేతగా నిల్చి ఉన్నా, మతబద్ధమై జీవిస్తున్నా, ఆ జీవనం ఏదో తెలియని లోటుతో, అంతరంగంలో ఆమె కోరుకుంటున్న ప్రశాంతతను అందివ్వలేక పోయింది. పుస్తకాధ్యయనం ద్వారా సత్యాన్ని తెలుసుకోవాలనే ప్రయత్నం చేసినా, అది ఆశించిన ఫలితాన్ని అందివ్వనందున ఏదో వెలితిగా భావించేది.

ఈ వెలితి ఆమెను భారతీయ సన్యాసిగా పేరు పొందిన స్వామి వివేకానందను కలుసుకునేవరకు బాధించింది. నవంబర్ 1895లో, బయట వాతావరణం బాగా చల్లగా ఉన్న ఒక మధ్యాహ్న వేళ, స్వామి

# సోదరి నివేదిత జీవితంలోని కొన్ని ముఖ్య సంఘటనలు

ఐర్లాండు దేశానికి చెందిన ఒక చిన్న పట్టణంలో ఒక మత ప్రచారకుని భార్య పురిటినొప్పులతో బాధపడుతూ, ఆ సమయంలో ఆ బాధలో తనకు పుట్టబోయే బిడ్డ క్షేమంగా బయటపడుతుందా లేదా అనే ఒక ఆవేదన కలుగగా, 'ఆ బిడ్డ బతికి బట్టకడితే నీ సేవలకై వినియోగిస్తానని' భగవంతునికి వాగ్దానం చేసుకుంది. అలా ఆ విధంగా తల్లి గర్భం నుండి బయటపడకముందే ఆ బిడ్డ భవితవ్యం తల్లిచే నిర్ణయించబడింది. భగవత్సేవకు అంకితం గావించబడిన ఆ పసిపాప మరెవరో కాదు – స్వామి వివేకానందుని ఆధ్యాత్మిక పుత్రికగా ప్రపంచపుటల్లో నిలిచిపోయిన సోదరి నివేదితయే అని సగర్వంగా చెప్పుకోవచ్చు.

☆ ☆ ☆ ☆ ☆

చిన్నతనం నుండే మార్గరేట్ (నివేదిత) సాహసబాలికగా, ఆత్మ విశ్వాసాన్ని కనబరుస్తూ తన ప్రత్యేకతను తెలియజేసేది. చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోవడంతో, కుటుంబ బరువుబాధ్యతలను చిరుప్రాయం నుండే చేపట్టవలసివచ్చింది. ఆమె చిన్ననాటి సంఘటనను ఒకటి ఇక్కడ చూద్దాము. అప్పటికి మార్గరేట్ వయస్సు పదమూడు

సంవత్సరాలు మాత్రమే, తన తల్లితో, చెల్లెలు, తమ్ములతో కలిసి ఉండేది. కుటుంబ ఖర్చులను తగ్గించుకునేందుకు మూడు సంవత్సరాల వయస్సు కలిగిన తమ్ముడిని ఐర్లాండులో నివసించే మాతామహుని వద్దకు పంపాలని వారు నిశ్చయించుకున్నారు. అయితే ఆ పిల్లవాడిని అక్కడ దింపి వచ్చేవారెవరు? నివేదిత తల్లి ఇతర కారణాల దృష్ట్యా వెళ్ళేందుకు వీలులేని పరిస్థితిలో ఉన్నది. దాని వలన ఆ బాధ్యతను చిన్నారి మార్గరేట్ తీసుకోవలసివచ్చింది. ఒక చిన్న పిల్లవాడిని వెంటబెట్టుకుని, కొంతదూరం నేలమీద, కొంత దూరం సముద్రయానం చేయగలగడం పెద్దవారికి కూడా అంత సులభమైన విషయం ఏమీ కాదు, అయితే ఈ పదమూడేళ్ళ బాలిక ఎటువంటి అనిశ్చితిని పొందకుండా, ప్రయాణ సమయంలో ఆ పిల్లవాడిని ఉత్సాహంగా ఉంచుతూ ఆ సుదీర్ఘ ప్రయాణాన్ని కొనసాగించి, మాతామహుని గృహానికి క్షేమంగా చేర్చింది. బహుశా భగవంతుడు ఉత్తమ కార్యాలను చేయించేందుకు, కొందరిని ముందుగానే ఎన్నిక చేసుకుని, వారికి చిన్ననాటినుండే సందర్భానుసారంగా తర్ఫీదు ఇస్తాడు కాబోలు! తన విద్యాభ్యాసాన్ని పదిహేడవ సంవత్సరానికల్లా పూర్తి చేసుకున్న మార్గరేట్, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టింది. కొద్దికాలంలోనే ఆ రంగంలో రాణించటమే కాక ప్రముఖ రచయిత్రిగా కూడా ఆ లండన్ నగరంలో గుర్తింపుని పొందింది.

☆ ☆ ☆ ☆ ☆

అది నవంబర్ నెల, 1895వ సంవత్సరం. అమెరికాలో వేదాంతోపన్యాసాలను ముగించుకుని, అంతకు రెండు నెలల ముందే

# నివేదిత సాభిప్రాయాలు

- శ్రీరామకృష్ణులు, వివేకానందులు - వారిరువురి జీవితాలు భారతీయతను మేళవించి చూపిస్తాయి. వారిరువురిని హృదయంలో నిలుపుకోవడమే భారతజాతికి ముఖ్య కర్తవ్యమై ఉన్నది.

- భారతదేశం విడదీయలేని అభేద్యతను, ఏకత్వాన్ని కలిగి ఉన్నదని భావిస్తున్నాను. సమాన గుణధర్మములు, సంతోషాలు, ప్రేమాభిమానాలు ఈ ఏకత్వానికి మూలమైన పునాదులు.

- ప్రస్తుత భారతావని వేళ్ళూనిన గతాన్ని తలపిస్తే, రానున్న కాలం ఉజ్జ్వల భవితవ్యాన్ని సూచిస్తోంది.

- మన దేశపు గత చరిత్రను, ప్రపంచ జీవనంలో ఒక భాగాన్ని చేయాలి. అప్పుడే జాతీయ ఆదర్శ పరమావధి చేకూరగలదు. అయితే ప్రపంచపుటాలోచనలలో, అన్నింటా అది ప్రతిబింబించే విధంగా చేయాలి. అలా ఉదారత్వాన్ని చూపగలగడంలో ఏ ఆచారాలు, సంప్రదాయాలు అవరోధం కాకుండా చూసుకోవాలి. ఎందుకంటే స్వార్థ ప్రయోజనాలకై చేసే ఆచార త్యాగాలు ఎటువంటి ఫలితాలను అందివ్వలేవనీ, మానవాళి వాటి వలన ఉపయోగపడలేదనీ ప్రకృతి ఇచ్చే నిర్ణయాత్మక తీర్పులో వెల్లడి అవుతోంది.

- ....స్వార్థరహిత మానవుడు వజ్రాయుధం వంటివాడు. అలాంటి స్థితికై మనం ప్రయత్నం చేస్తూ, తద్వారా భగవంతుని చేతిలో పరికరంగా మారే సమయానికై వేచి చూద్దాం. ఇది ఎలా సంభవం అనో, ఏ విధంగా చేయాలి అనో అడుగక, బలిపీఠం ముందు మోకరిల్లడమే మన కర్తవ్యమని తెలుసుకోవాలి.

- మిమ్మల్ని ఆలోచింపచేయడమే, ఆలోచనలోనికి దించడమే నా ఉద్దేశ్యం. లక్ష్యాలు, ప్రణాళికలను విద్యా విధానంలో ఏ విధంగా చేయాలో మీరే నిర్ణయించుకోవాలి.

- దివ్యత్వాన్ని కలిగి ఉన్న కష్టమైనా, పోరాటమైనా, త్యాగమైనా నాకు ఎంతో ప్రియమైనవి, అవే మనవని తెలుసుకోవాలి.

- విద్యాభ్యాస పరమార్థాన్ని గ్రహించి అందు పరిపూర్ణతను బడసినవారెవరైనా, స్త్రీ, పురుష లింగభేదం లేక జాతికి, మానవాళి మొత్తానికే ప్రత్యక్ష ఉదాహరణగా చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటారు.

- ధీరుడైనవాడు పోరాటాన్ని ప్రేమిస్తాడు, పోరాడేందుకు ఇష్టపడతాడు. అంతేకాక తన శాయశక్తులా ప్రయత్నించినా బలమైన ప్రత్యర్థి చేతిలో ఓడిపోయినప్పుడు కూడా ఆనందాన్ని అనుభవిస్తాడు... పోరాటం, పోరాటం, పోరాటమే అతని ఊపిరిగా నిలుస్తుంది. అందు ఎటువంటి పగ గానీ, నీచత్వం గానీ ఉండవు... పోరాటానికి పిలుపు వచ్చినప్పుడు నిద్రాహారాలను సైతం వదిలేందుకు సిద్ధపడగలడు.

# సోదరి నివేదితకు నివాళులు

1. '.....భారతదేశంలో కర్మాచరణకు సిద్ధమై వచ్చిన ఐరోపా దేశీయుల మనస్సులలో శ్రద్ధాభక్తుల కన్నా జాలి, సానుభూతి చూపించే లక్షణం ఎక్కువగా కనిపిస్తుంది.' ....కానీ నివేదిత జీవితం ఇందుకు భిన్నమైనది. మనకు నివేదిత అందించిన జీవితం ఎంతో విలువ కలిగినది. ఎటువంటి కపటత్వం, మోసపూరిత స్వభావము లేక నిస్వార్థంగా తనను తాను భారతదేశ సేవలకు సంపూర్ణంగా అర్పణ గావించుకున్నారు; తనకంటూ స్వార్థానికి ఏమీ మిగుల్చుకోవాలని ఆమె అనుకోలేదు. ప్రజాక్షేమానికై హృదయాన్ని ఎంతటి ఉన్నత ఆశయాలతో సమర్పణం గావించవచ్చో మనం ఆమె నుండి నేర్చుకోవలసి ఉంది. ఒక తల్లి తన పిల్లల అవసరాలను ఏ విధంగా గమనించి సేవ చేస్తుందో, ఆ విధంగా ప్రజానాడిని తెలుసుకోగలిగిన సజీవ మాతృహృదయాన్ని నివేదితలో చూడవచ్చు. ప్రజల కష్టాల పట్ల వ్యాకుల భావాన్ని కలిగిన హృదితో ఉంటూ, చిన్నపిల్లలనైతే తన ఒడిలోనికి చేర్చుకుని సేవించే తత్త్వం ఆమెయందు ప్రస్ఫుటమవుతుంది.

వాస్తవానికి సమస్త ప్రజలకు ఆమె తల్లి వంటిది. తన కుటుంబ పరిధిని దాటి, ఎల్లలు ఎరుగక సమస్త ప్రజానీకానికి విస్తరించగలిగిన ఇటువంటి మాతృత్వపు మూర్తిని ఇదివరలో మనం ఎన్నడూ చూసి ఉండలేదు. బాధ్యతాయుత కర్తవ్యం గురించి మనకు తెలుసు కానీ

ఇటువంటి పరిపూర్ణత్వంతో ప్రేమను పంచగల స్త్రీ మూర్తి మనకు తారసపడలేదు. ఆమె 'మన ప్రజలు' అని మాట్లాడుతున్నపుడు, అందులోని వాత్సల్య భావన సూటిగా హృదయానికి తెలుస్తుంది. అది మనలో ఇతరులు ఎవ్వరు మాట్లాడినప్పుడూ తెలియరాలేదు.

*– రవీంద్రనాథ్ టాగూర్*

2. నివేదిత యొక్క ప్రతీ పని, ప్రతీ ఆలోచన, ఆమెలోని భావోద్వేగాలు... అన్నీ భారతదేశపు ఆశయాలు, ఆదర్శాలు.... చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. నివేదిత ప్రవర్తనను గమనిస్తే, ప్రాచీన కాలంలో జీవన్ముక్తిని సాధించిన ఏ ఋషియో, పాశ్చాత్య చైతన్యాన్ని మేళవించుకుని తిరిగి భారతదేశానికి వచ్చి పురాతన తత్త్వాన్ని కలిగి ఉన్న తన దేశాన్ని, ప్రజలను చూస్తూ, సుపరిచిత పరిసరాలలో తిరుగాడుతూ తన సహజత్వాన్ని చూపుతున్నట్లుగా అనిపిస్తుంది. భారతదేశం యొక్క స్వప్నం నివేదితకు స్వప్నం, భారతీయ ఆలోచనా సరళి నివేదితలో వెలువరించబడింది.... భారతీయతను ఆమె ఎంతగా ఆకళింపు చేసుకోగలిగిందో తను రచించిన వ్యాసాలలో ప్రతిఫలిస్తూ ఉంటుంది....! భారతదేశం పట్ల ఆమెకు గల ప్రేమ భారతదేశపు అంతరంగాన్ని తరచి చూసేలా చేసింది.

*– సురేంద్రనాథ్ బెనర్జీ*

3. భారతదేశాన్ని నివేదిత ప్రేమించిన విధంగా, ఏ భారతీయులైనా ప్రేమించారా అన్నది సందేహాస్పదమైన విషయమే!

*– బిపిన్ చంద్రపాల్*

## నివేదిత జీవితంలో తేదీలవారీగా ముఖ్య సంఘటనలు

| | | |
|---|---|---|
| 1867, 28 అక్టోబర్ | : | నివేదిత దుంగన్నాన్ అనే కుగ్రామంలో ఉత్తర ఐర్లాండ్‌లో జన్మించారు. |
| 1877 | : | తండ్రియైన రెవరెండ్ శామ్యూల్ రిచ్‌మండ్ నోబుల్ మృతి. |
| 1884 | : | విశ్వవిద్యాలయ విద్యాభ్యాసం పూర్తి చేసుకుని, కెస్విక్‌లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టుట. |
| 1895, నవంబర్ | : | స్వామి వివేకానందను తొలిసారిగా కలిసారు. |
| 1898, 28 జనవరి | : | భారతభూమిపై (కలకత్తా) తొలిసారిగా పాదం మోపారు. |
| 22 ఫిబ్రవరి | : | దక్షిణేశ్వరానికి తొలిసారిగా వెళ్ళారు. శ్రీరామకృష్ణుల జన్మదినోత్సవ సంరంభంలో బేలూరు మఠంలో పాల్గొన్నారు. |
| 11 మార్చి | : | స్టార్ థియేటర్ యందు తొలి ఉపన్యాసం. |
| 17 మార్చి | : | మాతృదేవి శ్రీ శారదామాతను తొలిసారిగా దర్శించారు. |

# అనుబంధం

The Web of Indian Life, The Master as I saw Him, Notes of some Wanderings with the Swami Vivekananda, The Cradle tales of Hinduism, Studies from an Eastern Home, Civil Ideal and Nationality, Hints on National Education in India, Glimpses of Famine and Flood in East Bengal in 1906 – ఇవి నివేదిత రచించిన గ్రంథాలు.

ఇవి కాక అసంఖ్యాక వ్యాసాలు, శీర్షికలు – మతం, విద్య, రాజకీయం, ఆర్థికశాస్త్రం, సామాజికత, చరిత్ర, సాహిత్యం, కళలు అనే అంశాలమీద వ్రాయడమే కాక, ఎన్నో స్ఫూర్తిదాయక ఉపన్యాసాలను విస్తారంగా పర్యటిస్తూ చేసారు. కలకత్తాకు చెందిన అద్వైత ఆశ్రమం వారు **'The Complete works of Sister Nivedita'** అని 5 భాగాలుగా, ఆమె రచనలను, ఉపన్యాసాలను, పుస్తకాలలోని ముఖ్య విషయాలుగా పేర్కొంటూ ప్రచురించారు. 2500 పేజీలు మొత్తంగా కలిగిన ఆ సంపుటిలో ఉన్నతమైన ఆమె భావజాలం, ఆశయాలు కానవస్తాయి. ఇది కాక నవభారత ప్రచురణ సంస్థవారు **'నివేదిత వ్రాసిన ఉత్తరాలు'** పేరిట ఆమె వ్రాసిన 800 ఉత్తరాలకు పైగా కలిగి ఉన్న దానిని రెండు సంపుటాలుగా శ్రీ శంకరీ ప్రసాద్ బాబు సంపాదకీయాన బెంగాళిలో ప్రచురించారు.

# రెండు ఉత్తరాలు*

63, సెయింట్ జార్జిరోడ్, లండన్

ప్రియమైన మిస్ నోబుల్, 7 జూన్, 1896

నా ఆశయాన్ని క్లుప్తంగా రెండు మాటలలో వివరించాలనుకుంటే, మానవాళికి వారి దివ్యత్వాన్ని గురించి తెలియజేయడం, ప్రతీ ఒక్కరూ దానిని తమ దైనందిన జీవనంలో ఏ విధంగా భాగం చేసుకోవాలో చూపగలగడమని చెప్పవచ్చును.

ఈ ప్రపంచం మూఢనమ్మకాల సంకెళ్ళలో బందీయై ఉన్నది. హింసకు గురి అయ్యే వారు స్త్రీ అయినా, పురుషుడైనా, వారిని చూసి నేను జాలి పడుతున్నాను; అంతేకాక హింసించేవారిని చూస్తే మరింతగా జాలి కలుగుతోంది.

పట్టపగలువలె స్పష్టంగా కనిపించే సత్యం ఏమంటే, ఈ బాధలకు కారణం అజ్ఞానం మినహాయించి మరేమీ కాదు. ఎవరు అందజేస్తారు వారికి కాంతిని? గతంలో త్యాగం ద్వారా అందించబడింది. అవును, అది ఇప్పుడు మాత్రమే కాక, ఎన్ని యుగాలైనా, అదే నిలిచి ఉంటుంది. ప్రపంచంలో ఉత్తములు, ధీరులు అయినవారు ప్రజల సంక్షేమానికై తమని

---

* 1898, జనవరిలో నివేదిత (అప్పుడు మార్గరేట్ నోబుల్) భారతదేశానికి రాక మునుపు ఆమె నెరవేర్చవలసిన కార్యం గురించి, దాని యొక్క ఆవశ్యకత భారతావనికి ఏ విధంగా ఉన్నదో తెలుపుతూ, దానికై ఆమె తనను తాను ఏ విధంగా సిద్ధంచేసుకోవాలో వివరిస్తూ స్వామీజీ నివేదితకు చాలా ఉత్తరాలు వ్రాసారు. వాటిలో ఒకటి పూర్తిగా, రెండోది అవసరమైనంత మేరకు ఇక్కడ అందిస్తున్నాము.

తాము సంపూర్ణంగా కార్యాచరణలో సమర్పించుకున్నారు. కరుణార్ద్ర హృదయం, ప్రేమ కలిగినటువంటి వందలాది బుద్ధుల ఆవశ్యకత నేడు ఉంది.

ప్రపంచంలో గల మతాలన్నీ జీవన్మృతాలుగా మిగిలిపోయాయి. ప్రపంచానికి కావలసింది శీలం. ఎవరైతే తమ జీవితాన్ని నిస్వార్థ ప్రేమతో జ్వలింపచేస్తారో, అటువంటి వారి అవసరం ఈ ప్రపంచానికి ఎంతో ఉన్నది. వారు ప్రేమతో పలికే ప్రతీ పదమూ ఒక వజ్రాయుధమై ప్రపంచాన్ని కదిలిస్తుంది.

నీలో ప్రపంచాన్ని కదిలించేశక్తి, ఇతరులను అనుసరింప చేయగల శక్తి ఉన్నాయనడంలో నాకు ఎటువంటి అపనమ్మకం లేదు. పదనైన మాటలు, చేతలు మాకు కావాలి. మేల్కొనండి, మేల్కొనండి, మహితాత్ములారా! ప్రపంచమంతా బాధలతో అల్లాడుతుంటే నీవు నిద్రించగలవా? అందుచేత నిద్రిస్తున్న దేవతలు మేల్కొనేదాకా, మనలోనే ఉన్న దైవత్వం బదులు ఇచ్చేవరకు పిలుస్తూనే ఉందాము. ఇంతకన్నా జీవితంలో మరొకటి ఏమి ఉంటుంది? మరి ఏ ఇతర ఘనకార్యం ఉండగలదు? నా పయనంలో అడుగులు కదిలేకొద్దీ వివరాలు తెలియవస్తూ ఉంటాయి, అంతేకానీ ముందుగా ప్రణాళికలు అంటూ ఏమీ ఉండవు. ప్రణాళికలు ఏర్పడుతూనే వృద్ధి చెందుతాయి. కనుక నేను చెప్పేది ఒక్కటే – మేల్కొనండి, మేల్కొనండి!

సదా నీపై ఆశీస్సులు వర్షించుగాక! – వివేకానంద*

---

* Letters of Swami Vivekananda, Advaita Ashram, 1995 (PP.294-95)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bharatiya+Nivedita**

* * *